# ప్రత్యక్ష సాక్షి

తెలుగు దినపత్రిక

RNI No.APTEL/2011/38267

సంపుటి : 15 సంచిక : 285 మంగళవారం 02-06-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-



## విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయుటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546


## గోదావరి పుష్కరాలు ఘనంగా నిర్వహిస్తాం..

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

### సరస్వతి పుష్కరాల్లో పాల్గొన్న మంత్రి అడ్లూరి





**కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాప్ రిపోర్టర్ జగిత్యాల**

వచ్చే గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహిస్తామని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవ్ పూర్ మండలం కాళేశ్వరంలో నిర్వహిస్తున్న పవిత్ర సరస్వతి నది అంత్య పుష్కరాల సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ నది స్నానం ఆచరించి, అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రాష్ట్ర పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి శ్రీ శ్రీధర్ బాబు గారి నేతృత్వంలో ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు రాకుండా సరస్వతీ పుష్కరాలకు ఏర్పాట్లు చేసినట్లు మంత్రి అడ్లూరి తెలిపారు. ఇదే స్ఫూర్తితో వచ్చే గోదావరి పుష్కరాలు ఘనంగా నిర్వహిస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. కాళేశ్వరం క్షేత్రం ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టమైనదని, సరస్వతి అంత్య పుష్కరాలు భక్తులకు ఆధ్యాత్మిక చైతన్యాన్ని కలిగించే మహోత్సవమని పేర్కొన్నారు. శ్రీ ముక్తేశ్వర స్వామి వారి ఆశీస్సులు, సరస్వతి అమ్మవారి కరుణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. కష్టకాలంలో ఉన్నవారికి తాను ఇచ్చిన హామీలు వేరే విధంగా ఆశీర్వదించాలని భగవంతుని వేడుకున్నారు మంత్రి తెలిపారు. రాష్టంలో ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## ప్రజా ప్రభుత్వంలో ఆరోగ్య రంగానికి పెద్దపీట

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని



**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల ప్రజలకు అత్యాధు నిక వైద్య సేవలు అందించేం దుకు నిర్మిస్తున్న వరంగల్ సూపర్ మల్టీస్పెషా లిటీ ఆసుపత్రి పనులను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణ పురోగతి, వైద్య పరికరాల ఏర్పాటు, మౌలిక సదుపాయాలు, రోగులకు కల్పించనున్న సౌకర్యాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని మొదటి, రెండో అంతస్తులను ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల పురోగతిని తెలుసుకున్నారు. సుమారు 19.65 లక్షల చదరపు అడుగు ల విస్తీర్ణంలో నిర్మితమవుతున్న ఈ భారీ ప్రాజెక్టు రాష్ట్ర వైద్య రంగంలోనే ఒక ప్రతిష్టాత్మక సంస్థగా అవతరించబోతోందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టు నిర్మాణం 2022లో ప్రారంభమైనప్పటికీ అనంతర కాలంలో పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగలే దన్నారు. అయితే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని అదనపు నిధులు మంజూరు చేయడంతో పనులు వేగవంత మయ్యాయని తెలిపారు. ప్రస్తుతం నిర్మాణ పనులు దాదాపు 80 నుంచి 90 శాతం వరకు పూర్తయ్యాయని చెప్పారు. ఆసుపత్రికి అవసరమైన అత్యాధునిక వైద్య పరికరా లలో ఎంఆర్ఐ స్కాన్ మినహా దాదాపు అన్ని పరికరాలు ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయని, చాలా పరికరాల ఇన్‌స్టాలేషన్ పనులు కొన సాగుతున్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు.

ఇంటీరియర్ పనులు కూడా తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే అన్ని విభాగాలు సిద్ధమవు తాయని తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి కొండా సురేఖ , జిల్లా కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తూ పురోగతిపై సమీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. నిర్మాణ నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదనే ఉద్దేశంతో సంబంధిత కాంట్రాక్టర్లతో నిరంతరం సమావేశాలు నిర్వహిస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే పేద ప్రజలకు అత్యాధునిక నాణ్యమైన వైద్య సేవలు చేరువవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుతం హైదరా బాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అనేక ప్రత్యేక వైద్య సేవలు ఇకపై వరంగల్‌లోనే అందుబాటులోకి రానున్నా యని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలకే కాకుండా రాష్ట్రంలోని ఇతర జిల్లాలు, పొరుగు రాష్ట్రాల ప్రజలు కూడా ఈ ఆసుపత్రి సేవలను వినియో గించుకునే అవకాశం ఉంటుం దని వివరించారు. ఆసుపత్రి ద్వారా వైద్య సేవలతో పాటు స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతా యని అన్నారు. వైద్య సేవల కోసం అత్యుత్తమ ప్రతిభ కలిగిన వైద్యులను నియమించే ప్రక్రియ కొనసాగు తోందని, కింది స్థాయి ఉద్యోగా ల భర్తీలో స్థానికులకు ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తు న్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్మాణ స్థలానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యతను కూడా ఎమ్మెల్యే ప్రస్తావించారు. ఒకప్పుడు చారిత్రక నేపథ్యం కలిగిన జైలు ఉన్న ఈ ప్రాంతం అభివృద్ధి కోసం వినియోగించబడడం సంతోషకరమైన విషయమే అయినప్పటికీ, గతంలో ఈ ప్రాజెక్టుకు కేటాయించిన నిధుల నిర్వహణపై పలు ప్రశ్నలు తలెత్తాయని అన్నారు. ఆనాడు రూ.1100 కోట్ల ప్రాజెక్టు ప్రకటించడం గొప్ప విషయంగా భావించినప్పటికీ, ఆస్తులను తాకట్టు పెట్టే పరిస్థితులు రావడం బాధాకరమని వ్యాఖ్యానించారు. అయితే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనపు నిధులు కేటాయించి పనులను వేగవంతం చేసిందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని తెలిపారు. త్వరలో ఈ సూపర్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి పూర్తిస్థాయిలో ప్రారంభమైతే వరంగల్ వైద్యరంగ చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని, ప్రజలకు అత్యున్నత ప్రమాణాల వైద్య సేవలు అందించే కేంద్రంగా ఇది నిలుస్తుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఐ.ఐ.టి అడ్వాన్స్ డ్-2026 ఫలితాలలో "అల్ఫోర్స్" అఖండ విజయం..




**ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్**

సోమవారం ప్రకటించబడిన ఐ.ఐ.టి అడ్వాన్స్- 2026 ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు వివిద క్యాటగిరీ లలో జాతీయస్థాయిలో అద్భుత ర్యాంకులు సాదించారనీ ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కె. ప్రజ్ఞాన్ దీపక్ 75 వ ర్యాంకు సాధించగా, సి. హెచ్. లక్ష్మీహాసిని 400, ఎన్. రత్నప్రకాశ్ 497, బి. లిఖిత్ సాయి 785, ఎమ్. వశిష్ఠ 800, బి. స్పందన 954, కె. ధనుష్ 1294, ఎమ్. జోహన్ 1400, పటేల్ అక్షయ 1488, సి.హెచ్. అభిరామ్ రావు 1618, ఎ. సత్యవర్ధన్ 1678 ర్యాంకులు సాధించి "అల్ఫోర్స్" ఖ్యాతిని మరింత పెంచారని ఆయన అన్నారు.

1,000 లోపు 6 మంది విద్యార్థులు, 2,000 లోపు 11 మంది విద్యార్థులు, 3,000 లోపు 19 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడము విశేషం. పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ మరియు విద్యా ర్థుల అహర్నిషలు కృషి ఇంతటి ఘనవిజయానికి తోడ్పడ్డాయి. ఎప్సెట్-2026లో మా అల్ఫోర్స్ విధ్యార్థులు అద్భుత ర్యాంకులు సాధించారు. ప్రతీ సంవత్సరం అల్ఫోర్స్ అందించిన అద్భుత మైన ఐ.ఐ.టి కోచింగ్ ద్వారా ఐ.ఐ.టిలలో సీట్లు సాధించిన విద్యార్థుల సంఖ్య అనూహ్యం గా పెరగడం విశేషం. రాబోయే నీట్-2026 ఫలితాలలోకూడా మా అల్ఫోర్స్ చిన్నారులు అద్భుత ర్యాంకులు సాధిస్తా రని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## అక్రమ ముందస్తు అరెస్టులను ఖండించిన : బిఆర్ఎస్, బి ఆర్ఎస్ వి, బి ఆర్ఎస్ వై



**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి పట్టణంలో ఆసిఫాబాద్ జిల్లా పర్యటనకు వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి సందర్భంగా పట్టణ బిఆర్ఎస్, బిఆర్ఎస్ వి,బి ఆర్ ఎస్ వై విద్యార్థి సంఘాల నాయకులను ముందస్తు అక్రమంగా అరెస్టు చేసిన పట్టణ పోలీసులు ఈ సందర్భంగా వారు నాయకులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కి బిఆర్ఎస్ నాయకుల మీద అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయడంలో ఉన్న శ్రద్ధ, కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు ,420 హామీల డిక్లరేషన్ లపై దృష్టి పెట్టడం లేదని ఇచ్చిన హామీలు అములు చేయక వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే అక్రమ అరెస్టులతో రేవంత్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తుందని,ప్రజల దృష్టిని మళ్లించడానికి వివాక్షాలపై కక్ష సాధింపులు పోలీస్ వ్యవస్థను రాజకీయ అవసరాలకు వాడుకోవడం ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్తారని

విద్యార్థులు న్యాయమైన హక్కుల కోసం పోరాడుతున్న నాయకులను అణిచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఫీజు రియంబర్స్ మెంట్ సమస్యతో వేలాదిమంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజ్ రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థులపై నాయకుల పై జరుగుతున్న అణిచివేత చర్యలను తక్షణమే నిలిపివేయాలని విద్యార్థుల సమస్యలను పూర్తిగా పరిష్కారం అయ్యేవరకు ఉద్యమం నిరంతరం కొనసాగుతుందని విద్యార్థి హక్కుల కోసం పోరాటం ఆగదని వారు హెచ్చరించారు. అరెస్ట్ ఆయన వారు మందమర్రి మండలం, పట్టణం బిఆర్ఎస్ నాయకులు, ఏల్పుల రవీందర్, లౌడం రాజు కుమార్, ఎండి ఫిరోజ్, సది, తోట సురేందర్, దాసరి నవీన్, సీపెల్లి సాగర్, మాసు వెంకటేష్, అందే శ్రీకాంత్, ఎండి పాషా, అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

## వేలేరు నుండి హైదరాబాద్ కొత్త బస్సు సర్వీస్‌ను ప్రారభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి..






**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

వేలేరు నుండి హైదరాబాద్ వెళ్లే కొత్త ఎక్స్ ప్రెస్ బస్సు సర్వీస్ కు వేలేరు మండల కేంద్రంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కొత్త బస్సు సర్వీస్ వేలేరులో ఉదయం 4:00గంటలకు బయలుదేరి కమ్మరిపేట, బండ తండా, నారాయణగిరి, ముప్పారం, సాయిపేట, క్యాతంపల్లి, పెద్దపెండ్యాల, కరుణాపురం మీదుగా సికింద్రాబాద్ జూబ్లీ బస్టాండ్ కు ఉదయం 8:00 గంటలకు చేరుకుంటుంది అని తెలిపారు. తిరిగి సాయంత్రం 04:00 గంటలకు సికింద్రాబాద్ నుండి బయలుదేరి రాత్రి 08:00 గంటలకు వేలేరుకు చేరుకుం టుందని తెలిపారు. ప్రయాణి కులు ఈ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఎక్స్ ప్రెస్ సర్వీస్ ద్వారా మహిళలు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని పొందవచ్చని అన్నారు. జూన్ 2నుండి వేలేరు వరకు వచ్చే బస్సులను గొల్లకిష్టంపల్లి వరకు పొడిగించు నున్నట్లు ప్రకటించారు. ఈ బస్సు సర్వీస్ వెళ్లే ఆయా గ్రామాల ప్రజలు, ప్రయాణికులు ఆర్టీసీ సిబ్బందికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనగామ ఆర్టీసీ డిపో మేనేజర్, వేలేరు, ధర్మసాగర్ మండలాల సర్పంచులు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పాలన సాఫల్యాలు వైఫల్యాలు

2లో

# వాకింగ్‌లో ఎన్ని రకాలు ఉంటాయో తెలుసా..?



**మనకు అందుబాటులో ఉన్న అత్యంత సురక్షితమైన, అసలు ఖర్చు లేని వ్యాయామాల్లో వాకింగ్ ఒకటి. చిన్నారుల నుంచి పెద్దల వరకు ఎవరైనా సరే వాకింగ్ చేయవచ్చు. రోజూ 30 నిమిషాల పాటు వాకింగ్ చేయడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయి. అయితే వాస్తవానికి వాకింగ్‌లోనూ చాలా రకాలు ఉంటాయి. ఒక్కో రకమైన వాకింగ్ చేయడం వల్ల శరీరంలోని భిన్న అవయవాలకు భిన్నమైన ఫలితాలు కలుగుతాయి. అయితే ఎవరైనా సరే తమకు ఏ రకమైన వాకింగ్ సెట్ అవుతుందో దాన్ని చేయాల్సి ఉంటుంది. దీంతో ఎక్కువ ఫలితాన్ని పొందవచ్చు. ఇక వాకింగ్ లో ఎన్ని రకాలు ఉంటాయో, ఏ తరహా వాకింగ్‌తో ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.**


**బ్రిస్క్ వాకింగ్..:** వేగవంతమైన నడకను బ్రిస్క్ వాకింగ్ అంటారు. ఈ వాకింగ్‌లో చేతులను గట్టిగా ఊపుతూ గంటకు కనీసం 3 నుంచి 4 మైళ్ల వేగంతో వాకింగ్ చేయాల్సి ఉంటుంది. దీన్నే బ్రిస్క్ వాకింగ్‌గా చెబుతారు. ఈ తరహా వాకింగ్‌ను రోజూ 30 నిమిషాల పాటు చేస్తే బీపీ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. హృదయ సంబంధిత వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అయితే ఈ వాకింగ్‌ను రోజూ చేయాల్సిన పనిలేదు. వారంలో కనీసం 5 సార్లు చేసినా చాలు, దీంతో ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. కొలెస్ట్రాల్, అధిక బరువు ఎక్కువగా ఉన్నవారు, షుగర్ ఉన్నవారు ఈ వ్యాయామం చేస్తే మంచిది.

**పవర్ వాకింగ్..:** ఇక బ్రిస్క్ వాకింగ్‌నే ఇంకాస్త వేగంగా చేయాల్సి ఉంటుంది. అంటే గంటకు 5 మైళ్ల వేగంతో వాకింగ్ చేయాలన్నమాట. అలాగే చేతులను కూడా ఇంకాస్త వేగంగా ఊపాల్సి ఉంటుంది. దీన్నే పవర్ వాకింగ్ అంటారు. పవర్ వాకింగ్ వల్ల శరీరంలో క్యాలరీలు వేగంగా ఖర్చువుతాయి. అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారికి పవర్ వాకింగ్ ఎంతగానో మేలు చేస్తుంది. త్వరగా బరువు తగ్గవచ్చు. శరీరంలోని కొవ్వు త్వరగా కరిగిపోతుంది. ఈ వ్యాయామాన్ని కూడా వారంలో 5 రోజుల పాటు చేస్తే సరిపోతుంది. 2 రోజులు విశ్రాంతి తీసుకోవచ్చు.

**ట్రెయిల్ వాకింగ్..:** ప్రకృతి కాసేపు వాకింగ్ చేస్తూ కాసేపు రెస్ట్ తీసుకోవడాన్ని ట్రెయిల్ వాకింగ్ అంటారు. దీని వల్ల శరీరానికి ఆక్సిజన్ సరఫరా పెరుగుతుంది. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా మారుతాయి. శ్వాసకోశ సమస్యల నుంచి విముక్తి లభిస్తుంది. మైండ్ రిలాక్స్ అవుతుంది. ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఈ తరహా వాకింగ్‌ను రోజూ చేయవచ్చు. ఇక చిన్నపాటి పొడవైన స్టిక్స్ సహాయంతో నడవడాన్ని నోర్డిక్ వాకింగ్ అంటారు. దీని వల్ల శరీరంలోని పైభాగానికి కూడా సపోర్ట్ లభిస్తుంది. కండరాలు దృఢంగా మారుతాయి. వయస్సు మీద పడినవారు, బ్యాలెన్స్ సరిగ్గా లేనివారు లేదా సర్జరీలు అయిన వారు స్టిక్స్ సహాయంతో ఈ వాకింగ్ చేయవచ్చు. దీంతో త్వరగా కోలుకుంటారు.

**బ్యాక్ వార్డ్స్ వాకింగ్..:** సాధారణ వాకింగ్‌కు బదులుగా వెనక్కి కూడా నడవవచ్చు. దీన్నే బ్యాక్‌వార్డ్స్ వాకింగ్ అంటారు. దీని వల్ల శరీర భంగిమ సరిగ్గా ఉంటుంది. బ్యాలెన్స్ అదుపులోకి వస్తుంది. వెన్నెముక కండరాలు దృఢంగా మారి వెన్నుకు సపోర్ట్ లభిస్తుంది. వెన్ను నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే చెప్పుల్లేకుండా కూడా నడవవచ్చు. ఇలా ప్రకృతిలో పచ్చగడ్డి మీద నడవాల్సి ఉంటుంది. దీంతో అరికాళ్లలో ఉండే పలు నాడులకు భూమి ఆకర్షణ శక్తి లభిస్తుంది. దీంతో శరీరంలోని పలు నాడులు యాక్టివేట్ అవుతాయి. దీంతో పలు రకాల వ్యాధుల నుంచి బయట పడవచ్చు. ఇలా పలు రకాల వాకింగ్‌లలో మీకు కావల్సిన వాకింగ్‌ను చేసి దాంతో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు.

# కోపాన్ని అదుపులో పెట్టుకోవాలి !



కోపాన్ని మనసు నుంచి తొలగించుకొనేందుకు మనిషికి నిరంతర సాధన చేయాలి. అలా చేస్తే శరీరం అదుపులోకి వస్తుంది. కోపం జయిస్తే ఇంద్రియాలను జయించవచ్చు. వసిష్ఠుడి మీద కోపంతో విశ్వామిత్రుడు ఘోర తపస్సు చేశాడు. పరమశివుడు ప్రత్యక్షం కాగా ధనుర్వేద రహస్యాలను బోధించమని కోరతాడు. శివుడు అంగీకరించి అన్ని అస్త్ర విద్యలను సిద్ధింప జేస్తాడు. ఆ అస్త్రాలను వసిష్ఠుడిపై ప్రయోగించగా ఆయన తన తపశ్శక్తితో వాటిని నిలువరిస్తాడు. క్షత్రియుడిగా ఉండి బ్రహ్మర్షిని జయించడం కష్టమని విశ్వామిత్రుడు తెలుసుకుంటాడు. బ్రహ్మర్షిగా మారడానికి దీర్ఘకాలం తపోదీక్ష వహిస్తాడు. బ్రహ్మ ప్రత్యక్షమై బ్రహ్మర్షిత్వాన్ని పొందావని చెప్పినా అతడిలో పూర్తిగా సంతోషం కలగదు. వసిష్ఠుడితో 'బ్రహ్మర్షీ!' అని పిలిపించుకోవాలని ఉందన్న కోరికను తెలియజేస్తాడు. వసిష్ఠుడు అలాగేనని పలుకుతాడు. అయితే ఆయన పూర్తిగా క్రోధాన్ని విడిచిపెట్టాడో లేదో తెలుసుకోవాలనే ఉద్దేశంతో విశ్వామిత్రుడు తనవద్దకు వస్తేనే బ్రహ్మర్షీ అని పిలుస్తానని చెబుతాడు. విశ్వామిత్రుడు వసిష్ఠుడి వద్దకు వెళ్లగా ఎందుకు వచ్చావంటూ ప్రశ్నించి దూరంగా పొమ్మంటాడు. ఆయన వెళ్లబోతుండగా మరలా రమ్మంటాడు. ఇలా పదేపదే చేసినా విశ్వామిత్రుడి ముఖంలో ప్రశాంతత చెదరకపోయేసరికి నిజంగానే బ్రహ్మర్షివయ్యావంటూ అభినందిస్తాడు. పతన హేతువైన క్రోధాన్ని గెలిచి చూడు, నువ్వే విశ్వామిత్రుడివవుతావు. అందుకే మనలో ఉన్న క్రోధాన్ని జయిస్తే..ప్రపంచాన్ని జయించడమే కాదు..భగవంతుడినీ జయించవచ్చు.

# పెంకితనం పోగొట్టాలంటే..




పిల్లలు ఒక్కోసారి చాలా మొండిగా వ్యవహరిస్తుంటారు. తాము అనుకున్నట్లే జరగాలని పట్టుబడతారు. తమకు నచ్చినట్లు జరగకపోతే తల్లిదండ్రులనే కాదు.. ఎవరినైనా లెక్కచేయరు. ఒక్కోసారి అనకూడని మాటలు కూడా అనేస్తుంటారు. ఇంకాస్త రెచ్చిపోయి అక్కడ ఏ వస్తువుంటే అది.. ఒకవేళ చేతిలో ఉన్నదైనా.. అది ఎంత విలువైనదైనా.. ఏమాత్రం ఆలోచించకుండా విసిరి కొడతారు. ఇంకొందరు తల్లిదండ్రులపై దాడి చేస్తారు. ఇలాంటి పిల్లల ప్రవర్తనతో ఒక్కోసారి తల్లిదండ్రులూ ఓర్పు వహించలేక రెండు తగిలిస్తారు. అయితే ఇలా చేస్తే వారిలో మార్పు రాకపోగా, వారి ప్రవర్తన మరింత దిగజారుతుందనేది నిపుణుల హెచ్చరిక. వారి వైఖరిలో మార్పు తేవడానికి ఏవిధంగా వ్యవహరించాలో నిపుణులు కొన్ని సూచనలు చేస్తున్నారు. పిల్లలు జాలి, దయ, కరుణ, ఎదుటివారి పట్ల సానుభూతి, తోటివారి పట్ల సహానుభూతితో వ్యవహరించకపోతే.. వాటి గురించి చెప్పి, నేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. వీటన్నింటికన్నా ముందు స్నేహంగా, ప్రేమగా మెలగడం, ఆప్యాయంగా పలకరించడం, అనురాగం కలిగి ఉండడం ఎంత అవసరమో వివరించాలి. అసలు చెప్పకుండా ఇవన్నీ వారి నుంచి ఆశించడం అత్యాశే అవుతుంది.

**కారణాలు గుర్తించాలి..:** పిల్లలు ఇలా పెంకిగా వ్యవహరించడానికి అసలు కారణాలు ఏమిటో తెలుసుకోవాలి. ఒక్కోసారి పిల్లలు వారిలోని బాధల్ని సరిగా వ్యక్తపరచలేకపోవడమే ప్రధానకారణం అంటున్నారు నిపుణులు. వారికి కలిగే బాధ, కష్టం తల్లిదండ్రులకు వ్యక్తపరచలేనప్పుడే పిల్లలు ఇలా మొండిగా వ్యవహరిస్తారని అంటున్నారు. అలాంటి సందర్భాల్లో తల్లిదండ్రుల బాధ్యత మరింత ఎక్కువగా ఉంటుంది. పిల్లల బాధ ఏమిటో తల్లిదండ్రులే తరచి చూడాలి. ఇంకా చెప్పాలంటే తల్లిదండ్రులు కారణం ఏమిటో పరిశోధించాలి. అప్పుడే వాళ్లు ఏం చెప్పదలచుకున్నారో అర్థంచేసుకోవడానికి తల్లిదండ్రులే ప్రయత్నించాలని చెప్తున్నారు నిపుణులు.

**సభ్యమైన పదజాలం వాడేలా..:** పిల్లలు ఏదైనా కొత్త పదం వినగానే పదే పదే అదే రిపీట్ చేస్తుంటారు. అందుకే పిల్లల ముందు పెద్దలు జాగ్రత్తగా ఉండాలి. అదే సందర్భంలో పిల్లలు తోబుట్టువులతో, తల్లిదండ్రులతో, బయటివారితో, పెద్దలతో, తోటి స్నేహితులతో, బంధువులతో ఎవరితో ఎలా మాట్లాడాలో చెప్పాలి. ఎలాంటి పదజాలం ఉపయోగించాలి అనేది నేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అంటున్నారు నిపుణులు. మాట్లాడే విధానంతోనే తన పట్ల ఎలాంటి గౌరవం ఏర్పడుతుందో, తనకు నెరవేరాల్సినవి ఎలా వనగూడతాయో తెలియజెప్పాలి. ఇవన్నీ వారి భావోద్వేగాలనుమెరుగైనపద్ధతిలో వ్యక్తికరించడానికి తోడ్పడుతుంది. అంతేకాదు తమని తాము తీర్చిదిద్దుకోవడానికి, ప్రవర్తనపరమైన లోపాలు సరిజేసేందుకు ఉపయోగపడుతుంది. జాలి, దయ వంటి సుగుణాలు కూడా అలవడు తాయని చెప్తున్నారు నిపుణులు. కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా పిల్లల్లో మెరుగుపడతాయి. దీనివల్ల వారి భవిష్యత్తుకు మెరుగైన మార్గం ఏర్పడినట్లే. మంచి పదాలను నేర్పించడం వల్ల, వాళ్లు వాటిని ప్రాక్టీస్ చేయడం వల్ల వారి పట్ల వారికే నమ్మకం కలుగుతుందని అంటున్నారు.

**ప్రశంసించాలి..:** పిల్లలు తమ ప్రవర్తనను మార్చుకుంటున్నప్పుడు చిన్న అభినందన కొండంత ప్రోత్సాహాన్ని ఇస్తుంది. ఇలా చేయడం వల్ల వారిని మరింత బలంగా మార్పు వైపు ప్రోత్సహించినట్లే అంటున్నారు నిపుణులు. పిల్లలకు ప్రశంస అనేది బూస్టు లాంటిది. పిల్లలు తల్లిదండ్రులు ప్రోత్సహించాలనే ఎక్కువగా కోరుకుంటారు. అందుకే ఎలాంటి పనులు చేస్తే మీ నుంచి అభినందనలు వస్తాయో పిల్లలకు అర్థమయ్యేలా చెప్పాలి. దానివల్ల వారు అలాగే నడుచుకుంటూ తల్లిదండ్రుల నుంచి బోలెడు అభినందనలు పొందుతారు. పిల్లల్ని ప్రోత్సహించి, మంచి ప్రవర్తన కలవారిగా తయారుచేయండి అంటున్నారు నిపుణులు. దీనివల్ల పిల్లల్లో మొండితనం అనేదే కనపడదని చెప్తున్నారు.

## వట్టి వేరు.. ఉపయోగాలు వేర్వేరు..





సాధారణంగా ఎండాకాలంలో ఇల్లు చల్లదనం కోసం వట్టి వేళ్లతో చేసిన చాపలు వాడుతుంటారు. కొబ్బరి నూనెలో వేసుకుని కూడా కొంతమంది ఉపయోగిస్తుంటారు. వీటిని ఆహారంలో కూడా భాగం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. ఈ వేర్లలో ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. వీటిని ఎక్కువగా ఔషధాల్లో వాడతారని వైద్యులు చెబుతున్నారు. వట్టివేరుతో షర్బత్ తయారుచేసుకుని తాగడం వల్ల ఎండాకాలం తరచూ వచ్చే కడుపు నొప్పి, మలబద్ధకం, తలనొప్పి తగ్గుతాయి. నాడీ వ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. మెదడుకి రక్త ప్రసరణ సాఫీగా సాగుతుంది.వట్టివేరు సారం శరీరంలోని వేడిని తగ్గిస్తుంది. సువాసన భరితంగా ఉండడం వల్ల ఒత్తిడి కూడా దూరమవుతుంది.నిద్రలేమిని పోగొట్టి జీర్ణ సమస్యలని దూరం చేస్తుంది..తలనొప్పితో బాధపడుతుంటే ఈ వేర్లని నీటిలో నానబెట్టి ఆ నీటిని తాగొచ్చు. వేర్లని మెత్తని పేస్టులా నూరి దానిని తలపై పట్టిలా వేసుకుని కాసేపయ్యాక శుభ్రం చేసుకున్నా తలనొప్పి తగ్గిపోతుంది. వేర్లని ఓ గ్లాసులో వేసి ఓ నాలుగైదు గంటలు లేదా రాత్రంతా నానబెట్టి ఉదయాన్నే తాగాలి. దీని వల్ల డీహైడ్రేషన్ సమస్య దూరమవుతుంది. కుండనీళ్లు వాడేవారు ఈ వట్టివేరుని ఓ తెల్లని వస్త్రంలో మూట కట్టి ఆ నీటిలో వేయాలి. రెండు, మూడ్రోజులకి ఓసారి వట్టివేరును మార్చుకోవాలి. కుండ నీటిలో నానబెట్టిన వట్టివేర్లని పారేయకుండా దానిని మెత్తగా నూరుకొని ప్యాక్‌లా ముఖానికి వేసుకోవచ్చు. దీంతో ముఖంపై ఉన్న మచ్చలు, మొటిమలు దూరమవుతాయి. వట్టివేర్లని నీటిలో వేసి మరిగించి స్నానానికి వాడే నీటిలో కలిపి స్నానం చేస్తే చెమట వాసన దూరమవుతుంది.

# చెమటకాయలు పోవాలంటే..



వేసవి కాలంలో ప్రతి ఒక్కరూ ఎదుర్కొనే అతి ముఖ్యమైన సమస్యల్లో చెమటకాయలు ఒకటి. వీటి కారణంగా చర్మం దురద పెట్టటమే కాకుండా మృదుత్వాన్నికోల్పోతుంది. కొన్ని సహజసిద్ధమైన చిట్కాలను పాటిస్తే చాలా సులభంగా చెమటకాయల నుంచి బయట పడొచ్చు.

పెరుగు : చెమట కాయలు ఉన్న ప్రదేశంలో చల్లని పెరుగుని అప్లై చేసి 15 నిమిషాలు ఉంచాలి. తరువాత చల్లని నీటితో కడిగేసి మెత్తటి బట్టతో అద్దాలి. పెరుగులో సహజంగాఉండేయాంటీ బ్యాక్టీరియల్,యాంటీ ఫంగల్ ప్రాపర్టీస్ చెమటకాయలు రాకుండా చేస్తాయి.

రోజ్ వాటర్ : 200 ఎంఎల్ రోజ్ వాటర్‌లో నాలుగు టేబుల్ స్పూన్ల తేనె, 200 ఎంఎల్ ప్యూర్ వాటర్ కలపాలి. బాగా కలిపి ఐస్ ట్రేలో పోసి ఫ్రీజ్ చేయాలి. ఇవి క్యూబ్స్‌లా అయ్యాక నాలుగైదు క్యూబ్స్ తీసుకుని పల్చని మస్లిన్ బట్టలో చుట్టి చెమట కాయలు ఉన్న ప్రదేశంలో మృదువుగా అద్దాలి. రోజ్ వాటర్ చర్మం పీహెచ్ బ్యాలెన్స్‌ని మెయింటెయిన్ చేస్తుంది. ఎక్కువగా ప్రొడ్యూస్ అయ్యే ఆయిల్‌ని కంట్రోల్ చేస్తుంది.

గంధం : గంధానికి చల్లని ఫుల్ ఫ్యాట్ మిల్క్ కలిపి ఆ మిశ్రమాన్ని చెమట కాయలు ఉన్న ప్రదేశంలో పట్టించి గాలికి ఆరనివ్వాలి. ఆ తరువాత చల్లని నీటితో కడిగేయాలి.

ముల్తానీ మిట్టి : మూడు టేబుల్ స్పూన్ల ముల్తానీ మిట్టిలో రెండు టీ స్పూన్ల పుదీనా పేస్ట్ కలిపి తగినన్ని చల్లని పాలు పోసి స్మూత్ పేస్ట్ తయారు చేయాలి. ఈ మిశ్రమాన్ని చర్మం మీద అప్లై చేసి గాలికి ఆరనివ్వాలి. ఆ తరువాత చల్లని నీటితో కడిగేయాలి.

కలబంద : చెమటకాయలు ఉన్న ప్రదేశంలో కొంచెం కలబంద గుజ్జు రాస్తే త్వరగా తగ్గిపోతాయి. కలబందలో ఆస్ట్రిజెంట్ లక్షణాలు ఉండటం వలన చెమటకాయలు త్వరగా తగ్గటానికి సహాయపడతాయి. చర్మంపై ఉండే ఇన్‌ఫెక్షన్లను కూడా తగ్గిస్తుంది.

టీ ట్రీ ఆయిల్ : టీ ట్రీ ఆయిల్‌లో యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలు సమృద్ధిగా ఉంటాయి .కొంచెం టీ ట్రీ ఆయిల్‌ను తీసుకుని దానికి కొంచెం నీటిని కలిపి మిశ్రమంగా తయారు చేయాలి. ఆ మిశ్రమంలో కాటన్ బాల్‌ను ముంచి చర్మంపై రాస్తే చెమట కాయలు చాలా త్వరగా తగ్గిపోతాయి.

వెనిగర్ : టిష్యూ పేపర్‌ను తీసుకుని వెనిగర్‌లో ముంచి చెమట కాయలు ఉన్న ప్రదేశంలో అద్దాలి. ఇలా చేస్తే చెమట కాయలు త్వరగా తగ్గిపోతాయి.

లవంగ నూనె : కాటన్ బాల్‌ను తీసుకుని లవంగ నూనెలో ముంచి చెమటకాయలు ఉన్న ప్రదేశంలో రాస్తే చెమట కాయలు తగ్గుముఖం పడతాయి. తరచూ ఇలా చేయడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది.

# హైడ్రేటెడ్‌గా ఉంటేనే.. అందం!



వేసవి వేడి.. మీ చర్మం తేమను కోల్పోయేలా చేస్తుంది. చర్మం పొడిబారి.. అందం బీటలు వారుతుంది. అంతేకాదు.. సూర్యుడి హానికరమైన యూవీ కిరణాలు.. చర్మంలో మెలనిన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. తద్వారా చర్మం రంగు మారడంతోపాటు ముఖంపై నల్ల మచ్చలూ ఇబ్బంది పెడుతాయి. వీటినుంచి బయట పడాలంటే.. ఈ జాగ్రత్తలు తీసుకోవాల్సిందే!

చర్మాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడానికి పుష్కలంగా నీరు తాగాలి. రోజుకు కనీసం 8-10 గ్లాసులైనా తీసుకోవాలి. దీనివల్ల శరీరం నుంచి టాక్సిన్స్ బయటికి వెళ్లిపోతాయి. చర్మం లోపలి నుంచి హైడ్రేటెడ్‌గా మారుతుంది. నీటిశాతం అధికంగా ఉండే దోసకాయలు, పుచ్చకాయ, నారింజ, స్ట్రాబెర్రీలను ఎక్కువగా తీసుకోండి. ఇవి శరీరాన్ని హైడ్రేట్ చేయడమే కాకుండా.. చర్మానికి అవసరమైన పోషకాలను కూడా అందిస్తాయి. ఆహారంలో యాంటి ఆక్సిడెంట్స్, విటమిన్ సి ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. ఇవి యూవీ కిరణాల నుంచి చర్మానికి రక్షణ కల్పిస్తాయి. విటమిన్ సి.. శరీరంలో ఫ్రీరాడికల్స్‌తోపాటు మెలనిన్ ఉత్పత్తిని నిరోధిస్తుంది. నల్లమచ్చలు రాకుండా కాపాడుతుంది. ఇక ఎక్కువ సమయంపాటు ఏసీ గదుల్లో ఉన్నా.. చర్మం పొడిబారుతుంది. ఏసీల నుంచి వచ్చే పొడిగాలి.. చర్మంలో తేమను తొలగిస్తుంది. కాబట్టి, ఇంట్లో, కార్యాలయాల్లో హ్యూమిడిఫయర్స్‌ను ఏర్పాటు చేసుకోవాలి. ఇవి గాలికి తేమను అందించి.. చర్మం ఎక్కువ పొడిగా మారకుండా నిరోధిస్తాయి.చర్మ సంరక్షణ కోసం కలబంద వంటి హైడ్రేటింగ్ పదార్థాలను కలిగిన మాయిశ్చరైజర్లు వాడాలి. ఇవి చర్మం తేమను కోల్పోకుండా కాపాడతాయి. చర్మాన్ని మృదువుగా మార్చడంలో సహాయపడతాయి.వేసవిలోనే కాదు.. ఏడాదంతా సన్‌స్క్రీన్ లోషన్ వాడటం మంచిది. ఇది హైపర్‌పిగ్మెంటేషన్‌కు వ్యతిరేకంగా పనిచేస్తుంది. రసాయనాలు తక్కువగా ఉండే ఉత్పత్తులను ఎంచుకోండి. ఇక వేసవిలో ప్రతి రెండుమూడు గంటలకు ఒకసారి సన్‌స్క్రీన్ లోషన్‌ను అప్లయి చేస్తూ ఉండాలి.

# మెట్‌పల్లి పలు వార్డులలో ఇందిరమ్మ చీరల పంపిణీ..

**ప్రత్యక్ష సాక్షి, మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణ 14వ వార్డులో సోమవారం మున్సిపల్ ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం మంగళవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది.. ఈ కార్యక్రమాన్ని మెట్‌పల్లి మున్సిపల్ హౌవైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ మున్సిపల్ కో ఆప్షన్ నెంబర్ గజం లక్ష్మీ రవి కాంత్ మెట్‌పల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రైసోద్దీన్‌హౌనాయకులు మైలారపు రాంబాబుహౌముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారుహౌహౌవారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ చేరాలన్నదే లక్ష్యమని అందులో భాగంగానే మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ ఈ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మున్సిపల్



అధికారులు సిబ్బంది మహిళా సంఘాల అధ్యక్షురాళ్లు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.

# అధిక జ్యేష్ట పౌర్ణమిని పురస్కరించుకొని విశ్వశాంతి కోసం మహా గాయత్రీ యజ్ఞం

**(ప్రత్యక్ష సాక్షి, కోరుట్ల)**

విశ్వ గాయత్రి జ్ఞాన మందిర్ జగిత్యాలలో అధిక జ్యేష్ట పౌర్ణమిని పురస్కరించుకొని విశ్వశాంతి కోసం మహా గాయత్రీ యజ్ఞం పూజ కార్యక్రమాలు సోమవారం నిర్వహించారు. తదుపరి శాతవాహన కళా స్రవంతి కరీంనగర్, అభినయ కళానికేతన్ జగిత్యాల, సంయుక్త కళా సంస్థల ఆధ్వర్యంలో సిద్ధార్థ స్రవంతి అవార్డ్స్ పురస్కారాలు గాయత్రి జ్ఞాన మందిర్లో నిర్వహించడం జరిగింది. రంగస్థలం సీనియర్ నటులని దర్శకులని, గాయని గాయకులని సత్కరించడం జరిగినది. రంగస్థలం నటులు మంచాల రమేష్, సంపత్ కుమార్, గుగ్గిళ్ళహనుమయ్య చారి స్వరాజ్, గుండి జగదీ శ్వర్, మురళి మధు, శుభ, అయిత అనిత, మండలోజి వేణుగోపాల్, మందులోజు ఉదయ భాస్కర్, గుండేటి రాజు, జూపాక తిరుపతి, చింత శ్రీనివాస్, 20 మంది కళాకారులను స్రవంతి అవార్డ్స్ తో సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వైఎస్ శర్మ, సుబ్రహ్మణ్యం గుండేటి




రాజు పరివార్ సభ్యులు, కాసం అశోక్, పోచ మల్ల సంపత్, గడ్డమీది గంగాధర్, కనికరం లచ్చన్న, మంచి గంగారాం, కొమురవెల్లి లక్ష్మి, గర్వందుల పద్మ, విష్ణు ప్రియ, సిద్దు గర్వందుల, ఉదయ్ భాస్కర్ దంపతులు, విజయ్ కుమార్ దంపతులు భక్తులాల్ విచ్చేసి కార్యక్రమం విజయవంతం చేశారు. తదుపరి అన్నప్రసాద వితరణ జరిగినదని కొమరవెల్లి లక్ష్మీనారాయణ తెలియ జేశారు.

# ఘనంగా గ్రామ దేవతల ఆలయాల ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



**యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్**

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం యాద్గార్పూర్ గ్రామంలో గ్రామ దేవతల పండుగను గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. గ్రామంలో గ్రామ దేవతలకు నూతనంగా నిర్మించిన ఆలయాల మొదటి వార్షికోత్సవ వేడుకలను మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. రెండవ రోజైన నేడు మహాలక్ష్మి ఆలయంలో శివ శాస్త్రి ఆధ్వర్యంలో గణపతి పూజ, మండపారాధన, నవగ్రహ పూజ, హోమము, పుణ్యాహవాచనము, పూర్ణాహుతి, అమ్మవారి అభిషేకము అలంకరణ హారతి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం గ్రామంలోని ఆడపడుచులు మంగళహారతులతో స్థానిక చెరువు కట్ట వద్ద గల గంగమ్మ ఆలయం వరకు ర్యాలీగా వెళ్లి గంగమ్మకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

ఈ ర్యాలీలో ఏర్పాటు చేసిన డీజేలకు మహిళలు యువతను వేసిన స్టెప్పులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామంలోని మహాలక్ష్మి అమ్మవారు, నల్ల పోచమ్మ, పెద్ద పోచమ్మ, గంగమ్మ తదితర గ్రామదేవతల ఆలయాల్లో గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పూజారి శివ శాస్త్రి మాట్లాడుతూ... గ్రామదేవతల కృపా కటాక్షం గ్రామం పై ఉంటేనే గ్రామం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. గ్రామ దేవతలకు గ్రామస్తులు నిత్యం పూజలు చేస్తూనే ఉండాలని సూచించారు. ప్రజలు భక్తి మార్గంలో నడిచినప్పుడు భగవంతుడు ఆశీర్వాదం ఉంటుందని చెప్పారు. ఇలాగే ఐకమత్యంగా ఉండు ముందు ముందు మరిన్ని పండగలు చేయాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షేక్ గౌస్, మాజీ సర్పంచ్ కృష్ణ, ఉపసర్పంచ్ లాలయ్య,గ్రామ పెద్దలు పుల్కంటి కిష్టయ్య, మైత్రి సాయిలు, గైని గంగారాం, సంఘం సంజీ వ్, దాదుసాబ్ చోటు, సయ్యద్, ఆంజనేయులు, శ్యామ్, ఆనంద్, శ్రీధర్, గడ్డం కృష్ణ, దొడ్ల కిష్టయ్య, సాయ గౌడ్, మైబూబ్ , హనుమంతరావు పటేల్, రాజు మహారాజ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# యోగ వేసవి శిక్షణ శిబిరం ముగింపు..






**ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట**

విద్యార్థులు చదువుతోపాటు యోగా సాధన చేస్తే మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని వరంగల్ జిల్లా యోగా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ లయన్ చంద్రశేఖర్ ఆర్యా అన్నారు. గ్రేటర్ వరంగల్ నగరంలోని రంగశాయిపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో వరంగల్ జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి యోగ శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షులు బొలిశెట్టి కమలాకర్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ చంద్రశేఖర్ ఆర్యా మాట్లాడుతూ యోగాను ప్రతినిత్యం సాధన చేసినట్లయితే ఎలాంటి అనారోగ్య బారిన పడకుండా ఉంటారని ఆయన ఉన్నారు ఈ వేసవి శిక్షణ శిబిరంలో నేర్చుకున్న యోగ ఆసనాలను ప్రతినిత్యం ఇంటి వద్ద సాధన చేయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షులు కమలాకర్ మాట్లాడుతూ రంగశాయిపేటలో గత 35 సంవత్సరాలుగా వేసవికాలంలో ఎలాంటి ఫీజులు తీసుకోకుండా ఉచితంగా యోగాను పిల్లలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

గతంలో శిక్షణ పొందినవారు జాతీయస్థాయి యోగా క్రీడాకారులుగా ఎదిగారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రిటైర్డ్ తెలుగు ఉపాధ్యాయులు దామోదర్ మాట్లాడుతూ యోగ క్యాంపులో మొదటి రోజు నుండి చివరి రోజు వరకు నేర్చుకోవడం వల్ల యోగ విన్యాసాలను అలవోకగా వేస్తున్నారని ఆయన అన్నారు. యోగ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పాకాల రవీందర్ మాట్లాడుతూ ఈ వేసవి శిక్షణ శిబిరంలో శారీరక వ్యాయామంతో పాటు యోగ చేయడం వల్ల మానసిక ప్రశాంతత విద్యార్థులకు చేకూరిందని శిక్షణ శిబిరం ముగిసిన తర్వాత కూడా ప్రతిరోజు కొంత సమయం వెచ్చించి యోగ సాధన చేయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. కాకతీయ సేవా సమితి అధ్యక్షులు మండల నరసింహ రాములు మాట్లాడుతూ యోగ సాధన తో పాటు చదువుల్లో విద్యార్థులు రాణించాలని ఆయన అన్నారు. హన్మకొండ జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షులు కిషన్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు వేకువజామునే యోగ సాధనకు పంపించిన తల్లిదండ్రులకు ఇక్కడ నేర్చుకున్న విద్యార్థులకు శుభాభినందనలు తెలియజేశారు. ఈ శిక్షణ శిబిరంలో శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ హాజరైన అతీథులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు కత్తి కుమార్ స్వామి వ్యాయామ ఉపాధ్యాయులు పాషా వరంగల్ జిల్లా యోగా అసోసియేషన్ కోశాధికారి అడప. సాంబశివరావు యోగశిక్షకులు కోట.రజిత, ఆడప జ్యోతి, అడప.అభినవ నేతాజీ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# హరిగాన సుధాలహరి పుస్తక ఆవిష్కరణ..




**ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్**

కుసునూరు భద్రయ్య కీర్తనలు చదువుతుంటే వాగ్గేయ కారులు అన్నమయ్య క్షేత్రయ్యలు గుర్తుకు వస్తారని, అద్భుతమైన కీర్తనలు అందిం చిన భద్రయ్య అభినందనీ యుడని ఎస్.ఆర్.ఆర్.కె ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న సత్రం వేములవాడ మరియు కాశి అధ్యక్షులు కృషిరత్న బుస్సా శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లో మెకానిక్ గా పనిచేస్తున్న కుసునూరు భద్రయ్య రచించిన హరిగాన సుధా లహరి పుస్తకాన్ని సోమ వారం వేములవాడ లోని ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న సత్రం సమావేశ మందిరంలో జరిగిన కార్యవర్గ సమావేశం లో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ చక్కని కీర్తనలతో కూడిన హరిగాన సుధాలహరి పుస్తకాన్ని ప్రచురించిన భవానీ సాహిత్య వేదిక అధ్యక్షులు వైరాగ్యం ప్రభాకర్ అభినంద నీయులని అన్నారు. శ్రీనివాసుని లీలలను పలు రూపాల్లో, పలురీతుల్లో అవ తార విశేషాలతో భద్రయ్య రచించిన కీర్తనలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటాయని అన్నారు. కార్యక్రమంలో నిత్యాన్నదాన సత్రం ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్, కోశాధికారి కటుకం కిషన్, ఉపాధ్యక్షులు ఉప్పుల రామేశం, గంజి స్వరాజ్ బాబు, కటుకం భూమయ్య, సహాయ కార్యదర్శులు కట్కూరి శ్రీనివాస్,పోకల సూర్యం, ఆర్గనైజింగ్ కార్యదర్శులు కొమురవెళ్ళి వెంకటేశం,మైలారపు లింబాద్రి, ఫుడ్ కమిటీ ఛైర్మన్ బుస్స దశరథం,రెనోవేషన్ కమిటీ ఛైర్మన్ నగుబోతు రవిందర్,ఆడిట్ కమిటీ ఛైర్మన్ నల్ల ప్రభాకర్, సేవా కార్య క్రమాల కమిటీ ఛైర్మన్ కటుకం జనార్దన్ కవి మిత్రులు కిషోర్, సంతోష్, ప్రసన్న చారి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం - ఎన్డీయేతోనే సాధ్యం!

## డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి

**ప్రత్యక్ష సాక్షి శ్రీకాళహస్తి.**

సంక్షేమానికి కొత్త నిర్వచనాన్ని ఇస్తూ పేదవారి బాగోగులు చూడటమే అసలైన రాజకీయంగా చెప్పడమే కాకుండా, చేతల్లో చేసి చూపుతున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం తోనే ప్రజా సంక్షేమం సాధ్యం అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు.

ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం శ్రీకాళహస్తి పట్టణం,పూసల వీధిలో ఎన్డీయే కూటమి నాయకులు... వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, భారతీయ జనతా పార్టీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ స్వర్ణ వార్డు సచివాలయ సిబ్బందితో కలిసి పింఛను పంపిణీ చేయడం జరిగింది.

కేంద్రం సహకారం మరువలేనిది.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సియం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఒక పక్క రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం, మరో పక్క రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం యొక్క సహకారంతో కేంద్ర పథకాలను పునరుద్ధరించడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ కు సరైన సమయంలో తగినంత సహకారం అందించిన నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు.

దేశంలోనే అతి పెద్ద సంక్షేమ కార్యక్రమం "ఎన్టీఆర్ భరోసా పెన్షన్".. భారతదేశంలోని ఇతర రాష్ట్రాలలో ఎక్కడా అమలు చేయని రీతిలో సామాజిక భద్రతా పింఛను అత్యధికంగా పంపిణీ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నార్తుల సంక్షేమానికి ఏ విధంగా నిబద్ధతతో పనిచేస్తున్నది తెలుస్తున్నది అని, దానిలో భాగంగానే ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ఉదయం ఆరింటి కల్లా ప్రారంభమైంది అని తెలిపారు. జూన్ నెలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి రూ.2,728 కోట్లు విడుదల చేయడమే కాక, జూన్ నుంచి 5,606 స్పౌజ్ పెన్షన్లు మంజూరు చేసిందని, ఇప్పటి వరకు సామాజిక భద్రతా పెన్షన్ల కోసం



రూ.65,886.57 కోట్లు విడుదల చేసిన సియం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం యొక్క 'మొదటి ప్రాధాన్యత పేదల సంక్షేమం' అని భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద కుమార్ కొనియాడారు.

'సంక్షేమం – అభివృద్ధి' – శాంతిభద్రతల సంరక్షణతోనే సాధ్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సియం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం చూసి జగన్ రెడ్డి మరియు అతని బృందం ఓర్వలేక చౌకబారు విమర్శలకు దిగుతోందని, గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలు, ప్రస్తుతం సీఎం చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంపై ఉన్న విశ్వాసంతో మళ్లీ ఆంధ్రప్రదేశ్‌కు రావడం నచ్చని అరాచకవాదులు వైసిపి వారు అని, ఇందులో భాగంగానే ఇప్పుడు నంద్యాలలో వైఎస్ఆర్ విగ్రహం ధ్వంసం ఘటనను టీడీపీకి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని చలపతి నాయుడు విమర్శించారు. ఎన్నికల హామీ మేరకు డీఎస్సీని అత్యంత పారదర్శకంగా నిర్వహించి, వేలాది మందికి ఉపాధ్యాయులుగా అవకాశం కల్పిస్తే, ఇప్పుడు వైసీపీ నేతలు డీఎస్సీ నియామకాలలో అక్రమాలు జరిగాయని అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కుట్రలు జరుగుతున్నాయని చలపతి నాయుడు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గాలి చలపతి నాయుడు, మిన్నల్ రవి, కోలా ఆనంద్, డా.యం.ఉమేష్ రావు,వజ్రం కిషోర్,చాంద్ బాషా,బి.గిరిధర్,కోట చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 5వ తేదీలోపు మండలంలోని అన్ని కేంద్రాల్లో వరి ధాన్య కొనుగోళ్లు పూర్తి చేస్తాం..

## పెగడపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ బుర్ర రాములు గౌడ్



**కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల**

తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు పెగడపల్లి మండలం నామా పూర్ లో నందగిరి పిఏసిఎస్ ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మండల నాయ కులతో కలిసి మార్కెట్ కమిటీ ఛైర్మన్ బుర్ర రాములు గౌడ్ సందర్శించారు. అనంతరం ఛైర్మన్ మాట్లాడుతూ 95% కొనుగోళ్లు పూర్తి చేశామని రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం లో మిల్లర్లకు వరి ధాన్యం తరలించిన వెంటనే ఆన్లైన్ చేయడంతో 24 గంటల్లోపు రైతు ఖాతాలో నేరుగా డబ్బులు జమ కావడం జరుగుతుందని,అదేవిధంగా రాబోవు ఐదు రోజులలో మండలంలోని అన్ని కొను గోలు కేంద్రాల్లో ఉన్న మిగతా వరి ధాన్యం పూర్తిగా తూకం వేసి మిల్లర్లకు తరలిస్తామని ఆయన తెలిపారు. ఒకవేళ వర్షం కురిసి దాన్యం తడిసినా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుం దని రైతులు ఆందోళన చెంద వద్దని అన్నారు. ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడారి తిరుపతి,జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్, చెట్ల కిషన్ నాయకులు సందీ మల్లారెడ్డి, ఆకుల విష్ణు, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, కొనుగోలు నిర్వాహకులు శ్రీనివాస్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు స్వాంతన లభించేది ఎప్పుడు..

**దొంతి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మల్లాపూర్**

మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలో ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటనలో నలుగురు వ్యవసాయ కూలీలు మరణించిన సంఘటన జరిగి నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వపరంగా ఎలాంటి సహాయం అందకపోవడం వలన ఆ కుటుంబాల దుస్థితి అరణ్య రోదనగానే మిగిలి పోయింది. బి ఆర్ ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మొగిలిపేట మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తుందని, ప్రభుత్వం నుండి సహాయం లభించే అంతవరకు వారి పక్షాన నిలబడి కొట్లాడుతామని మండల అధ్యక్షులు తోట శ్రీనివాస రెడ్డి తెలియజేశారు. మొగిలిపేట గ్రామ మాజీ సర్పంచ్ వన తడుపుల నాగరాజు మాట్లాడుతూ సంఘటన జరిగి నాలుగు నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుల కుటుంబాలకు ప్రభుత్వపరంగా సహాయం అందించకపోవడం శోచనీయమని, సంఘటన దుస్థితిని ఉన్నతాధికారుల ,ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకు వెళ్లాలని ఒక్కో కుటుంబానికి 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా అందేలా కృషి



చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు తోట శ్రీనివాసరెడ్డి తో పాటు మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు దేవ మల్లయ్య,ముద్దం శరత్ గౌడ్, మ్యాకల సతీష్, వన తడుపుల నాగరాజు, మిట్టపల్లి మోహన్ రెడ్డి, మోకు ప్రవీణ్ రెడ్డి, జెల్లా ప్రసాద్, దూలూరి సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ మ్యాచ్ చూస్తూ డ్రైవింగ్..

## బావిలోకి దూసుకెళ్లిన కారు యువకుడు మృతి...

**ప్రత్యక్ష సాక్షి జగిత్యాల**

జగిత్యాల జిల్లా రూరల్ మండలంలోని మోరపెల్లిగ్రామ శివారులో ఘోర ప్రమాదం జరిగింది.రోడ్డు పక్కనున్న బావిలోకి దూసుకెళ్లిన థార్ కారు.కారులో ప్రయాణిస్తున్న జగిత్యాలకు చెందిన నివేష్, అశ్విన్, అరుణ్. ఇందులో కారు నడుపుతున్న అరుణ్

ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ ఫోన్‌లో చూస్తూ డ్రైవింగ్ చేసినట్లు సమాచారం. బావిలో మునిగి పోయిన కారు భారీ శబ్దం విని సంఘటన స్థలానికి చేరుకున్న గ్రామ స్తులు నివేష్ ను, అశ్విన్ ను బావి నుండి బయటకు తీశారు. గల్లంతైన అరుణ్ కోసం రెండు గంటల పాటు సహాయక చర్యలు చేపట్టగా కారుతో పాటు చిక్కుకుని, మృతి చెందిన అరుణ్ మృత దేహాన్ని బయటకు తీసిన రెస్క్యూ సిబ్బంది. ఈ ఘటనతో జగిత్యాల లో తీవ్ర విషాదం నెలకొంది.



printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com